## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం, ఏప్రిల్ 6, 2026 | పేజీలు: 6





# వడగండ్ల వర్షం బీభత్సం

**సుద్దపల్లిలో రైతుల పంటలు నేలమట్టం**

**సిరికొండలో రైతుల కష్టాలు నేలమట్టం**

**వడగళ్ల వాళ్ళతో పంట నష్టం**

**అయోమయంలో రైతన్న**

నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 5 (ప్రజా జ్యోతి )
నిజామాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షం రైతులపై తీవ్ర ప్రభావం చూపింది. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో కురిసిన వడగండ్ల వర్షం వందల ఎకరాల్లో వరి పంటలు, మామిడి తోటలను తీవ్రంగా దెబ్బతీసింది.
కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు పొలాల్లోనే నేలరాలిపోగా, కలాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లింది.
మామిడి తోటల్లో కాయలు నేలకూలడంతో రైతుల ఆశలు చెదిరిపోయాయి.
అలాగే బెండకాయ, నువ్వు పంటలు కూడా వడగండ్ల వానకు పూర్తిగా నాశనమయ్యాయని

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 05. (ప్రజాజ్యోతి)**
భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయం తి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్, అడిషనల్ కలెక్టర్ మధుమోహన్,గ్రందాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,ఆర్డీఓ గిరి,మున్సిపల్ కౌన్సిలర్స్, బహుజన



## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**– అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి**

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 05. (ప్రజాజ్యోతి) కామారెడ్డి భారతదేశ మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఆదివారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా



# వడగండ్ల వర్షం బీభత్సం







రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈదురు గాలుల ప్రభావంతో కొన్ని విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో రైతులకు మరింత నష్టం కలిగింది. ఇప్పటికే భారీగా పెట్టుబడి పెట్టిన రైతులు చేతికొచ్చే సమయంలో పంట నష్టపోవడంతో తీవ్రంగా మనస్తాపానికి గురవుతున్నారు.
తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో ప్రకృతి కోపం రైతుల కష్టాన్ని కళ్లముందే కూల్చేసింది. శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వర్షం తాటిపల్లి గ్రామాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట ఒక్కసారిగా కురిసిన వడగండ్ల వానతో నేలమట్టమై రైతుల ఆశలు చెదిరిపోయాయి.
గ్రామంలో సుమారు 650 ఎకరాల్లో వరి ధాన్యం నేలరాలిపోయిందని ఉప సర్పంచ్ దేవేందర్ తెలిపారు. చేతికొచ్చే పంట నాశనం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ... కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.
ఇదే పరిస్థితి మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా నెలకొంది. చీమన్‌పల్లి గ్రామంలో 80 ఎకరాలు, పందిమడుగు గ్రామంలో 30 ఎకరాలు, పెద్ద వాల్గొట్‌లో 250 ఎకరాలు, కొండూరు గ్రామంలో 200 ఎకరాల్లో వరి పంట నష్టపోయింది. అలాగే సర్‌పల్లి తాండాలో కూడా దాదాపు 50 శాతం వరి పంట దెబ్బతిన్నట్లు సర్పంచ్ చందర్ వెల్లడించారు.



సిరికొండ వ్యవసాయ అధికారి టి. నర్సయ్య అందించిన వివరాల ప్రకారం మండలంలో మొత్తం సుమారు 1210 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా. పంట నష్టంతో ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్న రైతులు... ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర సర్వే నిర్వహించి తగిన నష్ట పరిహారం అందించాలని వేడుకుంటున్నారు. ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

### పోలీస్ శాఖలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 5 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు ఆదివారం నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, అదనపు డీసీపీ (సి.ఏ.ఆర్) కె. రామ్ చందర్ రావు నాయకత్వం వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1908 ఏప్రిల్ 5న బీహార్‌లో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ చిన్నప్పటి నుంచే కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ తన సంకల్పంతో సమాజంలో మార్పు తీసుకువచ్చిన మహానీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు.
భారత రక్షణ మంత్రిగా 1971 యుద్ధంలో ఆయన చూపిన నాయకత్వం, ఉప ప్రధానిగా పరిపాలనలో ఆయన పాత్ర, అలాగే హరిత విప్లవంలో



వ్యవసాయ మంత్రిగా చేసిన సేవలు దేశాభివృద్ధికి కీలకమని వివరించారు. ఆయన జీవితం నిజాయితీ, నిబద్ధతకు నిలువుటద్దమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సతీష్, వినోద్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు సంతోష్ రెడ్డి, సాయన్న, సిసిఆర్‌బీ ఎస్సైలు శివరాం, విజయ్ కుమార్, సూపరింటెండెంట్ శంకర్‌తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది, సిసిఆర్‌బీ, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఎస్, సెంట్రల్ కంప్లైంట్ సెల్, ఐటి కోర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోమ్ గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

మెండోరా:ఏప్రిల్ /05 (ప్రజా జ్యోతి):
మెండోరా మండల కేంద్రంలోని కెనాల్ బస్టాండ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ, బాల్కొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టేజ్ ప్రోగ్రామ్‌లో నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రసంగించిన నాయకులు, సమాజంలో సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, బీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, చెన్నయ్య పోచన్న,గంగాధర్, సుధీర్ నాగ్, సాయన్న, బెనర్జీ, కళాకారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరంలో బాబు జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర విశిష్టమైందని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం వివిధ కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తూ దేశాభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం పోరాడారని వివరించారు.
సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరిస్తూ ముందుకు సాగాలని అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు అర్పించారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

సంఘాల నాయకులతో కలిసి ఉప ప్రధాని ఫోటో కి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ని ఫోటోలకు పూల మాలలు వేసినప్పుడు కాదు ఆయన ఆశయాలను అనుసరించినప్పుడే మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. అంటరానితన విముక్తి, శ్రామిక వర్గానికి సమాన పనికి సమాన వేతనం, సరియైన గౌరవం కోసం నిరంతరం పోరాడాడు అని అన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం.

రెంజల్, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండల కేంద్రం పీఎం శ్రీ పాఠశాల ఆవరణలో ఆదివారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్రైజ్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు మాట్లాడుతూ రెంజల్ మండలం లోని పేదవారిని దృష్టిలో పెట్టుకొని సేవలు అందించాలని దృక్పదముతో సన్ రైజ్ సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు ఆర్థోపెటిక్




డాక్టర్. రాఘువేంద్ర, కార్డియాలజిస్ట్ డాక్టర్. కంచె గోపికృష్ణ, ఇండోనేలోజి డాక్టర్. వినయ్ ధన్వాల్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్. రామ్ భూపాల్ రెడ్డి వివిధ రకాల 200 వ్యాధిగ్రస్తులకు మధుమేహం, గుండె, ఎముకలు, వెన్నుముక, నరాలు,జనరల్ చికిత్సలు నిర్వహించి అవసరమైన వ్యాధిగ్రస్తులకు షుగరు, రక్తపోటు ఈసీజీ , బ్లెడ్ గ్రూపు పరీక్షలు నిర్వహించి తగు సలహాలు, సూచనలు వివరిస్తూ మత్రలు పంపిణీ కార్యక్రమం చేశారు.. ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెంజల్ మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల బోధన్ రూరల్ సీఐ విజయబాబు సన్రైజ్ ఆసుపత్రి వైద్య నిపుణులను, ఆస్పత్రి యజమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులలో ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే స్వచ్ఛంద కార్యక్రమలు చేపట్టాలని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులను సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత హనుమాన్లు(బుజ్జి), ఉపసర్పంచ్ శీలం మానస రాకేష్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి కట్ట. ఆంజనేయులు, నీలా గ్రామ సర్పంచ్ యోగేష్, ఆసుపత్రి మేనేజ్మెంట్ చక్రవర్తి, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండ్రియాల్ గొలుసు చోరీ కేసును ఛేదించిన తాడ్వాయి పోలీసులు

- ఆన్‌లైన్ ఆటల వ్యసనమే దొంగతనానికి కారణం
- సీసీ కెమెరాల సాక్షిగా దొరికిపోయిన గొలుసు దొంగ
-కత్తితో బెదిరించి దోచుకున్న నిందితుడు అరెస్ట్
- బంగారు గొలుసు స్వాధీనం
-ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 05. (ప్రజాజ్యోతి)**

గురువారం ఉదయం సుమారు 4:00 గంటల సమయంలో, బాణాల అనసూయ అనే మహిళ తన ఇంటి ముందు పనులు చేస్తుండగా,ముఖానికి మాస్క్ ధరించిన ఓ వ్యక్తి కత్తితో బెదిరించి ఆమె మెడలోని సుమారు 3 తులాల బంగారు గొలుసును తెంపుకుని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

ఈ కేసులో జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్.శ్రీనివాస రావు పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలకు సదాశివనగర్ సి.ఐ బి. సంతోష్ కుమార్, తాడ్వాయి ఎస్.ఐ వై. నరేష్ మరియు సిసిఎస్ఎస్.ఐ ఉస్మాన్ బృందాలను తయారుచేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.దర్యాప్తులో భాగంగా ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను మరియు ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, నిందితుడు అదే గ్రామానికి చెందిన బాణాల తిరుపతి రెడ్డిగా గుర్తించి, ఆదివారం క్రిష్ణాజివాడి బస్‌స్టాండ్ వద్ద గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇట్టి నిందితుని విచారించగా, నిందితుడు జల్సాలు, ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసై డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైనాడు. నిందితుడు పక్క ప్లాన్ ప్రకారం గొలుసు దొంగతనం చేయాలని నిర్ణయించుకొని దొంగతనం చేసినాడు అని విచారణలో తేలింది.

నిందితుని వివరాలు:

బాణాల తిరుపతి రెడ్డి (తండ్రి) గోపాల్ రెడ్డి, తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామానికి చెందినవాడు.

నిందితుని వద్ద నుండి స్వాధీనం పరచుకున్నవి:

1. సుమారు 30 గ్రాముల బరువు గల రెండు వరుసల బంగారు పుస్తెల తాడు (రెండు ముక్కలు).
2. నేరానికి ఉపయోగించిన కత్తి మరియు ముఖానికి కట్టుకున్న స్కార్ఫ్.
3. నిందితుడు ధరించిన దుస్తులు: రెడ్ కలర్ టీ-షర్ట్, లైట్ గ్రే కలర్ షర్ట్, ప్యాంట్ మరియు నేర సమయంలో ధరించిన నలుపు స్కార్ఫ్.

ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వంటి వ్యసనాలు యువతను అప్పుల ఊబిలోకి నెట్టి, చివరికి వారిని నేరస్థులుగా మారుస్తున్నాయి. క్షణికమైన ఆశ కోసం అప్పులు చేసి, ఆ అప్పులు తీర్చడానికి దొంగతనాలు వంటి దారి తప్పే పనులు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును జైలు పాలు చేసుకోవద్దని పోలీసులు హెచ్చరించారు. కేవలం యువత మాత్రమే కాకుండా, పిల్లల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల వ్యవహార శైలిని, వారి ఖర్చులను మరియు ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించడం తమ బాధ్యత అని పోలీసులు తెలిపారు.

కేసును అత్యంత వేగంగా ఛేదించిన సదాశివనగర్ సి.ఐ సంతోష్ కుమార్, ఎస్.ఐ లు నరేష్, ఉస్మాన్ మరియు కానిస్టేబుళ్లు ఇర్ఫాన్, సమ్రాట్, దేవిచంద్, శ్రీకాంత్, గణపతి, మైసయ్య, రవి (సిసిఎస్)లను జిల్లా ఎస్పీ యం.రాజేశ్ చంద్ర అభినందించారని ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్. శ్రీనివాసరావు తెలిపారు.

# గుడాడి రెడ్డి సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

**--అధ్యక్షులుగా కాటిపల్లి రాజిరెడ్డి**

**--నూతన కమిటీని సన్మానించిన సంఘ సభ్యులు**



**సదాశివనగర్, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామం లోని రెడ్డి సంఘంలో ఆదివారం గుడాడి రెడ్డి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కాటిపల్లి రాజిరెడ్డి ఎన్నిక.అధ్యక్షులు మాట్లాడుతూ 2026-27 సంవత్సరం కు గాను మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నూతన కార్యవర్గం కాటిపల్లి రాజిరెడ్డి. కోశాధికారిగా మామిడి సాయి రెడ్డి. కార్యవర్గ సభ్యులుగా కందడి సాయి రెడ్డి. నల్లవెల్లి అశోక్ రెడ్డి. కుంట సాగర్ రెడ్డి. ఎన్నికయ్యారు నూతన కమిటీని సంఘ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో విజయం

**- అభినందించిన ఉపాధ్యాయులు**

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 05. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో 4 వ చదువుతున్న డి.సాన్వికా గ్రాండ్ ఒలింపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించిందనీ, తన తరగతిలో ప్రథమ స్థానం పొందడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విశిష్ట ప్రతిభ చూపి ఈ విజయాన్ని అందుకుంది.

సాన్వికా సాధించిన ఈ విజయం ఆమె కృషి, పట్టుదల అంకితభావానికి నిదర్శనం అని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.




# జగ్జీవన్ రామ్ మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త: పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 05( ప్రజా జ్యోతి)**

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ:సర్పంచ్ ధర్మ తేజ



**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**

బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ దండోరా నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఉప సర్పంచ్ పరమేష్ పంతులు ముఖ్య అతిథులుగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు చీదరి బాలకృష్ణ, పార్టీ నాయకులు గాండ్ల సంతోష్ కుమార్, దులిగి ఎల్లప్ప, గొల్ల సాయిలు, మొండి గంగారం తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అక్రమ ఇసుక రవాణా నిరోధానికి చెక్‌పోస్ట్

**డోంగ్లి మండలం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 05**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం సిర్పూర్ శివారు నుంచి సాగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుంచి ఈ చెకోపోస్ట్ అందుబాటులోకి వచ్చింది. ఇక్కడ ఉదయం, రాత్రి వేళల్లో షిఫ్టుల వారీగా గ్రామ రెవెన్యూ అధికారులను విధుల్లో నియమించారు. తనిఖీ కేంద్రం ఏర్పాటుతో అక్రమ రవాణాకు బ్రేక్ పడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# బాబూజీ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

## సర్పంచ్ రెంజర్ల అనీల్ కుమార్

బాన్సువాడ /బీర్కూర్ ఆర్ సి ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)



స్వతంత్ర సమరయోధుడు, సామజికవేత్త, భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బరంగ్ ఏడ్గి గ్రామ సర్పంచ్ రెంజర్ల అనీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద డా. బాబూ జగ్జీవన్ రాం 119 వ జయంతి ఉత్సవాలను మాదిగ దండోరా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని, భారత దేశ స్వతంత్రం కోసం పోరాటం చేశారన్నారు. అదేవిదంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల అభ్యున్నతి కోసం, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవం కోసం, రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో దేశ రక్షణ కోసం బాగా కృషి చేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా అణగారిన వర్గాల అస్పృశ్యత నిర్ములన కోసం పోరాటం చేశారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ప్రవీణ్ దేశ్ ముఖ్, ఏఎంసీ డైరెక్టర్ గొండ్ల రాజు, పంచాయతీ కార్యదర్శి గురునాద్, వార్డు సభ్యులు ఫుల్కంటి గంగవ్వ, బట్టికాడి భూమవ్వ, రాచకొండ బాలయ్య, గైని సాయిలు, లక్కపల్లి హన్మాండ్లు, నాయకులు కాదేపురం గంగన్న, బోయి లాలయ్య, కుమ్మరి గంగారాం, బుజ్జిగొండ, నీరడి రాములు, వడ్ల నాగయ్య, సిద్ధంశెట్టి శివరాజ్, గైని చిన్న రాములు, నల్లి లక్ష్మణ్, బొజ్జ రామయ్య, మేత్రి చంద్రయ్య, రాచకొండ గంగారాం, బోయి చిన్న సాయిలు, బొజ్జ శంకర్, బోయి జైపాల్, బోయి సుధాకర్, టేకుర్ల సతీష్, క్యాదెని లక్షప్ప, మేత్రి పీరుగొండ, కోటగిరి గంగొండ, సందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింబూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ జయంతి....!



దోంగ్లి మండలం (ప్రజాజ్యోతి)ఏప్రిల్ 05

దోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి, జగ్జీవన్ రావ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మానేవార్ సంతోష్,ఫీల్డ్ అసిస్టెంట్ గొలే ధర్మపాల్,

వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ధర్మ తేజకు ఘన సన్మానం..

**దుంపల రాజుకు శాలువతో సత్కరించిన గ్రామ యువకులు..**



బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)

పండగలు కనుమరుగవుతున్న తరుణంలో బీర్కూరు గ్రామంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా, జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ, మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు సహకరించిన దుంపల రాజుకు గ్రామ యువకులు శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. బీర్కూర్ గ్రామంలో మునుపెన్నడు లేనివిధంగా ఈ సంవత్సరం గజలమ్మ జాతర, రథోత్సవం, ఎడ్ల బండ్ల ఊరేగింపు, కుస్తీ పోటీలను నిర్వహించినందుకు గ్రామ యువకులు అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నవీన్, కుర్రి కృష్ణ, వడ్ల బసవరాజ్, పోతుల వెంకటేష్, చామకూర రాజు, మహేష్, యట మహేష్, ప్రసాద్, రాజు, సుధాకర్, ఇరూప శంకర్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు..

# సీతాయిపల్లి, సర్వపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



గాంధారి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)



గాంధారి మండలంలోని సీతాయిపల్లి, సర్వపూర్ గ్రామాల్లో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సంబంధిత సర్పంచులు ప్రారంభించారు. సీతాయిపల్లిలో సర్పంచ్ అంజాద్ ఖాన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా, సర్వపూర్‌లో సర్పంచ్ మేకల సాయిలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంజాద్ ఖాన్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తక్కువ ధరలకు దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని, ఐకేపీ కేంద్రాల ద్వారానే ధాన్యం విక్రయించాలని కోరారు.సర్వపూర్ సర్పంచ్ మేకల సాయిలు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని కోరారు. రైతులు దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో సీతాయిపల్లిలో సీసీ కాశీనాథ్, రమేష్, వీఓఏ గౌస్ ఖాన్, సంఘం అధ్యక్షురాలు సాయమ్మ తదితరులు పాల్గొన్నారు. సర్వపూర్‌లో శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

బిచ్కుంద , ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గ గ్రామ పంచాయతీలో బాబు జగ్జీవన్ రావు జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె , ఉప సర్పంచ్ అంజలి ప్రాల్హాద్ సూర్యవంశీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన గొప్ప నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జి పి వర్కర్స్. మల్లేష్. శంకర్. యోగేష్. సురేష్. తదితరులు పాల్గొన్నారు.



# చేద్మల్ తాండ, మతు సంగం లో ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**గాంధారి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)**



గాంధారి మండలంలోని చద్మల్ తాండ గ్రామ పంచాయతీలో బాబు జగ్జీవన్ రావు జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బస్సి దేవి సింగ్, ఉప సర్పంచ్ అంగోత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన గొప్ప నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కారోబార్ దౌలత్ రామ్, గర్దాష్, భజన్ నాయక్, మాజీ సర్పంచ్ చంద్రు, సుంద, పాండు, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.అలాగే గాంధారి మండలంలోని మతుసంగం గ్రామంలో కూడా బాబు జగ్జీవన్ రావు జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మాదోజీ వందన-బల్వంత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా, పాలక వర్గ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

13013

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన మాజీ జడ్పీటీసీ హరలే తానాజీ రావు

గాంధారి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

తెలంగాణ సాధించిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని మాజీ జడ్పీటీసీ హరలే తానాజీ రావు తీవ్రంగా ఖండించారు. గజ్వేల్‌లో జరిగిన ఈ ఘటనను ఆయన హేయమైన చర్యగా అభివర్ణించారు.ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడి కార్యాలయంపైనే దాడి జరగడం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల భద్రతపై కూడా ఇది ఆందోళన కలిగించే అంశమని అన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని హరలే తానాజీ రావు డిమాండ్ చేశారు.



# సంతా మా ఊరి సంత

-వారాంతపు సంత ఆకర్షిస్తున్న వింత
-తాజా చేపలను పోటీపడి కొంటున్న జనం
-తాజా కూరగాయలకు కిక్కిరిసిన జనం
-అంగట్లో ఆకుకూరలు అదుర్స్



సదాశివనగర్, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

సంతా మా ఊరి సంత... వారానికోసారి జోరుగా సాగెట్టి సంతా మా ఊరి సంత... అన్నట్లుగా సదాశివనగర్ మండల కేంద్రంలో వారాంతపు



సంతలో తాజా చేపలను జనాలు ఎగబడి కొంటున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంవల్ల చల్లదనం కోసం జనాలు కిలో 180 రూపాయలు పెట్టి కుంటున్నారు సంతలో ఎక్కువ జనాలు చేపల చుట్టూ గుంపులుగా ఏర్పడ గా వింతగా మారింది. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల చల్లదనం కోసం తాజా చేపలను విక్రయిస్తున్నారు. తాజా చేపలు రేటు అణువుగా ఉందని జనాలు చేపలను కొనుగోలు చేస్తూ సంబరపడుతున్నారు.

దశాబ్దాల నుండి విశేష స్పందన:---

సదాశివనగర్ మండల కేంద్రంలో వారాంతపు సంత దశాబ్దాల కాలం నుండి ఆదివారం నిర్వహించడం విశేషమే ఆదివారం సంత నిర్వహించడం వల్ల ఉద్యోగస్తులు గృహిణులు వ్యాపారవేత్తలకు ఆదివారం సంత అణువు గా ఉంది ఈ సంతలో తాజా కూరగాయలు, రకరకాల ఆకుకూరలు మర్కల్, తీర్మాన్ పల్లి గ్రామాలతోపాటు ముదేగాం, కుప్రియాల్ గ్రామాల రైతులు తాజా కూరగాయలను ఎప్పటికీ అప్పుడు తెంపుకొని ఈ సంతలో విక్రయిస్తుంటారు. కూరగాయలతో పాటు మటన్, చికెన్,నిత్యవసర వస్తువులు బట్టలు, స్వీట్ పానీయాలు, విక్రయిస్తుంటారు. వీటిని కొనుగోలు చేయడానికి మండల వాసులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కొనుగోలు చేయడానికి ఈ వారంతపు సంతకు వస్తుంటారు. ఈ వారాంతపు సంత ఆదివారం కావడం వల్ల దశాబ్దాల కాలం నుంచి నేటికీ విశేష స్పందనగా అనవుగా కొనసాగడం వల్ల విక్రయదారులు, కొనుగోలుదారులు సంబరపడుతున్నారు.

## రూ.20 లక్షల సీసీ రోడ్ పనుల ప్రారంభం

గాంధారి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని మతుసంగం గ్రామంలో ఆదివారం నాడు నూతన సీసీ రోడ్ పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ రహదారి పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ అభివృద్ధికి ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మదోజీ వందన-బల్వంత్ రావు, ఉప సర్పంచ్ బుచ్చి స్వామి, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ వజీర్ ముకుందరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మదోజీ శంకర్ రావు, గ్రామ వీడీసీ చైర్మన్ కళ్యంపేట్ సాయిలు పాల్గొన్నారు.అలాగే వార్డ్ మెంబర్లు నిరడి బలరాజ్, చిర్ర సంతోష్, వజీర్ సంగరావు, పట్లోళ్ల రాంచందర్ రావు తదితర గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని పనుల ప్రారంభాన్ని అభినందించారు.



## డిసిసి అధ్యక్షునికి ఘన సన్మానం



సదాశివనగర్, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి డైరెక్టర్ గా సదాశివనగర్ మండలం యాచారం తండాకు చెందిన మాలోత్ విట్టల్ నియామకమయ్యారు. నియామకమైన సందర్భంగా మాలోత్ విట్టల్ ను యాచారం మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్ పరశురాం, ఉత్తనూర్ మాజీ చైర్మన్ మంగ్య నాయక్ బలియా నాయక్, ప్రకాష్, ఫిర్ సింగ్, సాంగ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ సింగ్, శాలువాలతో సన్మానించారు. డిసిసి విట్టల్ మాట్లాడుతూ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉంది. గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్తానని అన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు: సర్పంచ్



బిచ్కుంద ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి )

ప్రజా పాలన ప్రభుత్వ హాయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కృషి ఫలితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతున్నాయని డోంగ్లి మండలంలోని మోగా గ్రామ సర్పంచ్ హాలే బస్వంత్ అన్నారు. ఆదివారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉన్నప్పటికీ ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వ హాయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కృషి ఫలితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, గ్రామ పెద్దలు పంచాయితీ పాలకవర్గం సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్నూర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

బిచ్కుంద ఏప్రిల్ 05 ( ప్రజా జ్యోతి )

బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని మద్నూర్ గ్రామ సర్పంచ్ ఉషా-సంతోష్మేస్త్రి అన్నారు. గ్రామపంచాయతీలో ఆదివారం బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రజల కోసం కంటి, ముక్కు, చెవి, గొంతు తదితర వ్యాధుల వారి కోసం ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరం వైద్యులు, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పంచాయతీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## అకాల వర్షం బాధిత రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 5 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రూరల్ శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి భరోసా ఇచ్చారు. ఎవరూ అధైర్యపడొద్దని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అకాల వర్షాల వల్ల జరిగిన నష్టంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.అకాల వర్షం, గాలివాన కారణంగా గుడిసెలు కోల్పోయిన బాధితులను కూడా గుర్తించి వారికి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. అలాగే దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, నేలకొరిగిన చెట్లు తొలగింపు వంటి పనులు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

తమది రైతు ప్రభుత్వమని... రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం తప్పకుండా వారి వెంట ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎవరూ నిరుత్సాహానికి లోనుకాకుండా ధైర్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

త్వరలోనే క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి వెల్లడించారు.



## సెల్‌ఫోన్ కొనివ్వలేదన్న మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య


**మెండోరా: ఏప్రిల్ /05 (ప్రజా జ్యోతి)**



మెండోరా మండలంలోని సోన్ పేట గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిండి మధు (19) అనే యువకుడు సెల్‌ఫోన్ కొనివ్వలేదన్న మనస్థాపంతో గడ్డిమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గడ్డిమందు త్రాగిన అనంతరం కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే నిజామాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో మధు మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మెండోర ఎస్సై సుహాసిని తెలిపారు.

# అప్పుల ఊబిలో కౌలు రైతులు....





**ప్రజా జ్యోతి. బోధన్ మండలం. ఏప్రిల్ 5...**

నిజాంబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ పరిధిలోని పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే షకీల్ మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లి పంటలను పరిశీలించడం జరిగింది. సాలూర మండలం.హున్స ఖాజాపూర్ మందర్న గ్రామాలలో వరి మామిడి మొక్కజొన్న పంటలు భారీగా నష్టపోయాయి అకాల వర్షంతో రైతులను నిండా ముంచేసింది. కోత దశలోకి వచ్చిన వరి పంట మొత్తం నెలకొరిగింది. వరి రైతులు మాకు ఊరి మిగిలింది అని అంటున్నారు ఆరుగాలం పండించిన పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఆత్మహత్య చేసుకుంటామని అంటున్నారు తక్షణమే ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని రైతులు గగ్గులు పెడుతున్నారు. సుమారు 1000. ఎకరాలకు పైగా రాళ్లవానకు పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చేతికొచ్చిన పంట నష్టపోయిందని అప్పులు తిరుద్దామనుకునే సమయానికి రైతులకు కన్నీళ్లు మిగిలాయి రైతుల ఆశలపై అకాల వర్షం పిడుగుల రాళ్ల వర్షం పడడంతో పంట నష్టపోయింది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బోధన్ ఎమ్మెల్యే శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి గారు రైతులపై దయవుంచి మాకు తగిన న్యాయం చేయాలని వారు అంటున్నారు

## రాత్రి కురిసిన వడగళ్ల వానతో ధ్వంసమైన పంటలు.



**ధర్పల్లి :ఏప్రిల్ /5 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లో శనివారం కురిసిన వాన చేతికొచ్చిన పంటలు నేలపాలువిషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ పంటల పరిశీలన వచ్చి పంటలన్నీ పరిశీలి ంచి చాలా నష్టపోయిన రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని వెంటనే నిధులు కేటాయించి ప్రతి రైతును ఆదుకోవాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో ధర్పల్లి మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మండల తెరాస పార్టీ అధ్యక్షుడు మైపాల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ పండుగ వేడుకలు

**మెండోరా: ఏప్రిల్/ 05 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండలంలోని దూదిగాం, సోన్ పేట్, మెండోరా, పోచంపాడు, గ్రామాల్లో క్రైస్తవ భక్తులు ఆదివారం ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే భక్తులు తమ తమ దేవాలయాలకు చేరుకుని సిలువ వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తిగీతాలు ఆలపిస్తూ యేసుక్రీస్తును ఆరాధించారు.

దూదిగాం గ్రామంలోని సిఎస్ఐ దేవాలయంలో మహిళలు ర్యాలీగా సిలువ వద్దకు చేరుకుని క్యాండిల్స్ వెలిగించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చర్చి పాస్టర్ రెవ. ఎం. ప్రసాద్ పిలుపు మేరకు ఎల్లారెడ్డి ప్రాంతానికి చెందిన ఎద మినిస్ట్రీ వ్యవస్థాపకులు బ్రదర్ శ్రీనివాస చారి, హెప్సిబా చారి పాల్గొన్నారు.ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను వివరించిన వారు, మానవాళి పాప విమోచన కోసం ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు మూడవ రోజు పునరుత్థానం ద్వారా మరణంపై విజయం సాధించినట్లు వివరించారు. “దైవ కుమారుడికి మరణం లేదు” అనే




విశ్వాసాన్ని చాటే పవిత్ర దినమే ఈస్టర్ పండుగ అని తెలిపారు.ప్రత్యేక భక్తి గీతాలతో ఆరాధనలు నిర్వహించగా, హాస్టల్ విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. దూదిగాం గ్రామానికి చెందిన అక్కపత్రి లేయా డేవిడ్ కుటుంబ సభ్యులు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ దేవాలయ కమిటీ సభ్యులు, యువకులు, వృద్ధులు మరియు క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెవెంత్ బెటాలియన్‌లో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 5 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలంలోని సెవెంత్ బెటాలియన్‌లో భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు, దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.సమాజంలో సమానత్వం, న్యాయం, సేవా భావంతో పనిచేయాలని కమాండెంట్ సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పిడిఏస్ బియ్యం పట్టివేత...

. ప్రజా జ్యోతి ఏప్రిల్ 5.. బోధన్ పట్టణంలోని నిత్యం తనిఖీలో భాగంగా పలు గ్రామాలు మరియు మండలాలు తిరుగుతూ డొమెస్టిక్ సిలిండర్లు మరియు పిడిఎఫ్ రైస్ ఈరోజు సాయంత్రం రైకూరు గ్రామానికి చెందిన మోహిన్ అనే వ్యక్తి దగ్గర.4 నాలుగు క్వింటాల బియ్యాన్ని బోధన్ గంజ్ రోడ్ బసవతారక్ నగర్లో పట్టుకున్నారు అనంతరం పోలీస్ స్టేషన్ వచ్చి డి టి. హనుమాన్లు మరియు పోలి స్ శాఖ వారు ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది



# డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి....

## --118 వ జయంతి పురస్కరించుకొని నివాళులర్పించిన నాయకులు

సదాశివనగర్, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)



డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి 118 వ జయంతిని పురస్కరించుకొని సదాశివనగర్ మండల కేంద్రంలో జగ్జీవన్ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల బాగయ్య. జగ్జీవన్ రావు 118 వ జయంతిని పురస్కరించుకుని బాగయ్య. మాట్లాడుతూ ఆయన షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఒక ప్రముఖ భారతీయ కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు అంటరానివారిగా పరిగణించబడే వర్గానికి సమానత్వం సాధించడానికి కట్టుబడి ఉన్న అఖిల భారత నిమ్న వర్గాల లీగ్‌ను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.ఆయన జవహర్‌లాల్ నెహ్రూ మధ్యంతర ప్రభుత్వపు మొదటి మంత్రివర్గంలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా పనిచేశారు. మరియు అతి పిన్న వయస్కుడైన మంత్రి కూడా. ఆయన 1970 నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా మరియు తరువాత 1977 నుండి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన దళిత దిగ్గజంగా ఎదిగిన ఆయనను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కవిన్. మండల జనరల్ సెక్రెటరీ జగ్గ బాలరాజ్. గ్రామ అధ్యక్షుడు చిందం రాజయ్య. ఉప సర్పంచ్ ప్రవీణ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్. వార్డు మెంబర్లు మరికంటి దాకయ్య. రాజు. మరియు నాయకులు తలారి బాలరాజ్. కొమ్ము సాయిలు. కోరి శీను. సంపత్. రాజయ్య సింగరాయపల్లి రమేష్. బంటు స్వామి. రాజయ్య. కమ్మరి బాలయ్య. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 5 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ గారు బడవు, బలహీన వర్గాల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డా. జి. వాణి మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితం మహిళలకు గొప్ప స్ఫూర్తి అని తెలిపారు. ఆయన చూపిన విలువలు, పట్టుదల, సేవాస్ఫూర్తి మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాల వైపు ముందుకు సాగేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి. రాంబాబు, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డా. జి. వాణి, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డా. రాథోడ్‌తో పాటు వివిధ విభాగాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి



**ఆర్మూర్ ఏప్రిల్ 05 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని అయినా బాబు జాగ్జీవన్ రాం 118 జయంతి కార్యక్రమం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అలాగే మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బాబు జగజీవన్ రామ్, భారతదేశానికి చెందిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు రాజకీయ నాయకుడు. ఆయన 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం లోని చంద్వా గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆయనకు విద్య మీద ఆసక్తి ఎక్కువగా ఉండేది.స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. దళితుల హక్కుల కోసం ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వంలో ఆయన అనేక ముఖ్య పదవులు నిర్వహించారు.ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఆయన జయంతిని జరుపుకుంటారు. బాబు జగజీవన్ రామ్ మనకు సమానత్వం సేవా భావం నేర్పిన మహానుభావుడుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పల గణేష్,ఉప సర్పంచ్ దార్ల సుసేన్ కుమార్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుకన్య,వార్డ్ మెంబెర్స్ ,గ్రామ వీడిసి సభ్యులు, మాజీ సర్పంచులు. ఎంపిటిసి లు,వివిధ కుల పెద్దలు,మాదిగ కుల సంఘ పెద్దలు మహేష్, బాజీరావు, గంగాధర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## బోధన్‌లో బాపూ జగ్జీవన్ రావ్ జయంతి



**ప్రజా జ్యోతి.బోధన్ ఏప్రిల్ 5...**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాని శ్రీ బాపూ జగ్జీవన్ రాం గారి జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం శక్కర్ నగర్ చౌరస్తా వద్ద విస్తృతంగా జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ వికాస్ మహత్ గారు హాజరై, బాపూ జగ్జీవన్ రాం గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆయన సేవలను కొనియాడుతూ, సామాజిక సమానత్వానికి చేసిన కృషిని గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వారు:చైర్మన్ తుమ్ పద్మ శరత్ రెడ్డి వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ గంగాధర్ పట్వారి ఏసీపీ శ్రీనివాస్ ఎమ్మార్వో విట్టల్ జాదవ్ కృష్ణ.జై కిషోర్ కుమార్ నాగయ్య, నాగనాథ్, నాగేశ్వరరావు సీఐ వెంకటనారాయణ
అలాగే కార్యక్రమంలో:ఎమ్మార్పీఎస్ నాయకులు పి. పాపారావు, గంగా శంకర్, అంకుదాముబిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల రవీందర్ యాదవ్ కౌన్సిలర్ లంక రవి, గొర్రెల గంగారం బీజేపీ నాయకుడు బాలరాజ్
విగ్రహ కమిటీ సభ్యులు మందుగుల విద్యాసాగర్, జియారి నాగయ్య, బండారి యాదగిరిమరియు ఇతర ప్రముఖులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బాపూ జగ్జీవన్ రాం గారు సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి చేసిన సేవలు అపారమని, ఆయన ఆశయాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు

## ధర్పల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.వినయ్



దర్పల్లి: పిబ్రవరి/ 5(ప్రజా జ్యోతి)
దర్పల్లి ఎస్ ఐ శ్రీనివాస్ సెలవుపై వెళ్లగా నిజామాబాద్ నుంచి బదిలీపై వచ్చిన ఎస్ఐ కే. వినయ్ ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు మా బాధ్యత ఎవరైనాఆటంక కలిగిస్తే చర్యలు తప్పవుయువత సన్మార్గం లో నడవాలి, మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా మంచిగా పై చదువులు చదువుకోవాలని మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని మాకు దొరుకుతె కేసులు తప్పవని అన్నారు

## చేపలు పట్టేందుకు వెళ్లి యువకుడు మృతి...



నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 5 (ప్రజా జ్యోతి )
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం సర్పల్లి తాండ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాలవతు రమేష్ (29) చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు.
ఎస్సై జె. రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... శనివారం మద్యం సేవించిన మత్తులో గ్రామ శివారులోని కొత్త కుంట వద్దకు చేపలు పట్టేందుకు వెళ్లిన రమేష్‌కు ఈత రాకపోవడంతో నీటిలో పడి ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై జె. రామకృష్ణ తెలిపారు.